# సీఎం, డిప్యూటీ సీఎంపై రోజా కీలక వ్యాఖ్యలు.!

**అమరావతి, ఉదయం న్యూస్**



ఏపి మాజీ మంత్రి రోజా సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. రాయలసీమకు చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని అసెంబ్లీలోనే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని అన్నారు. హైదరాబాద్ లో మీ ఆస్తులు కాపాడుకోవటం కోసం రాయలసీమ భవిష్యత్తుని ఎలా తాకట్టు పెడతారని సీఎంను ప్రశ్నించారు. రాయలసీమలోనే పుట్టానని డబ్బా కొట్టుకునే పవన్ కళ్యాణ్..ఇప్పుడదే రాయలసీమకి అన్యాయం జరుగుతుంటే ఏం చేస్తున్నావ్ అన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి అప్పగించే విధంగా చర్యలు.

**ఉదయం న్యూస్ వనపర్తి**



తీసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు....( నేడేమంగళవారం) వనపర్తి జిల్లా కలెక్టర్ ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. వైద్య పాఠశాల భవనంతో వాటు. మెస్ వసతి గృహ భవనాన్ని. మెస్ పార్కింగ్ ఏరియాను కూడా పరిశీలించి ఆర్ ఎండ్ బి ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఫిబ్రవరి 15 తేదీ లోపు పూర్తి చేసి అప్పగించే విధంగా పనులు వేగవతం చేయాలని ఆదేశించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రసంగిస్తూ ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు చివరి దశకు చేరుకున్న నేపథ్యంలో ఏ మాత్రం ఆలస్యం కాకుండా మిగతా ఏ పనులను అనుకున్న గడువులోపు పూర్తి చేయాలని అన్నారు. ఫిబ్రవరి 15 లోపు కళాశాల అవనాన్ని అప్పగించే విధంగా పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. వనపర్తి జిల్లా ఆర్ అండ్ బి కార్య నిర్వాక ఇంజనియర్ దేష్యా నాయక్. వనపర్తి జిల్లా వైద్య కళాశాల వైద్య కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్. వనపర్తి స్థానిక తహసిల్దార్ రమేష్ రెడ్డి. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార ఏపీఆర్వో సుభాష్ అదితరులు ఉన్నారు.

# ఈనెల 31 నుంచి కేంద్ర బడ్జెట్ సమావేశాలు

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**



పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు జనవరి 31 నుంచి ప్రారంభం కానున్నాయి తొలి రోజున పార్లమెంటు ఉభయ సభలు సమావేశమవు తాయి, ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టనుం ది, తొలిసారిగా రాజ్య సభలో ఆదివారం రోజున బడ్జెట్ ప్రవేశ పెట్టడం చర్చం శానీయంగా మారింది,
ఈ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం కొన్ని కీలక బిల్లు లను ప్రవేశపెట్టే అవకాశం ఉంది దేశవ్యాప్తంగా ఒకే సారి ఎన్నికల నిర్వహించే విధానం వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లుపై చర్చ జరగనుంది,30 రోజులు జైల్లో ఉంటే సీఎం తోపాటు.. మంత్రులను పదవి నుంచి తొలగించే బిల్లులపై చర్చ జరగనుంది, ఈ బిల్లు ప్రవేశ పెట్టబడితే దేశ రాజకీయ వ్యవస్థలో పెద్ద మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి అప్పగించే విధంగా చర్యలు.



**ఉదయం న్యూస్ వనపర్తి**

తీసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు....
( నేడేమంగళవారం) వనపర్తి జిల్లా కలెక్టర్ ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. వైద్య పాఠశాల భవనంతో వాటు. మెస్ వసతి గృహ భవనాన్ని. మెస్ పార్కింగ్ ఏరియాను కూడా పరిశీలించి ఆర్ ఎండ్ బి ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఫిబ్రవరి 15 తేదీ లోపు పూర్తి చేసి అప్పగించే విధంగా పనులు వేగవతం చేయాలని ఆదేశించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రసంగిస్తూ ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు చివరి దశకు చేరుకున్న నేపథ్యంలో ఏ మాత్రం ఆలస్యం కాకుండా మిగతా ఏ పనులను అనుకున్న గడువులోపు పూర్తి చేయాలని అన్నారు. ఫిబ్రవరి 15 లోపు కళాశాల అవనాన్ని అప్పగించే విధంగా పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. వనపర్తి జిల్లా ఆర్ అండ్ బి కార్య నిర్వాక ఇంజనియర్ దేష్యా నాయక్. వనపర్తి జిల్లా వైద్య కళాశాల వైద్య కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్. వనపర్తి స్థానిక తహసిల్దార్ రమేష్ రెడ్డి. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార ఏపీఆర్వో సుభాష్ అదితరులు ఉన్నారు.

# వనపర్తి జిల్లా ఎస్పీని సన్మానించిన శ్రీ వాసవి సేవాసమితి సభ్యులు

**ఉదయం న్యూస్ వనపర్తి**

ఎస్పీ సునీతా రెడ్డి ని సన్మానించిన మహిళ సంఘం .
మంగళవారం రోజు వనపర్తి జిల్లా ఎస్పీ మేడం సునీత రెడ్డి ని శ్రీ వాసవి సేవా సమితి వనపర్తి జిల్లా నూతన కార్యవర్గం కలిసి ఎస్పీ మేడంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు అదే విధంగా నూతన సంవత్సర క్యాలెండర్ ఎస్పి మేడం చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్పీ మేడం మాట్లాడుతూ మీ సమస్త ఏమేమి కార్యక్రమాలు నిర్వహిస్తుంది అని అడిగారు శ్రీ వాసవి సేవా సంస్థ గురించి వారికి వివరించడం జరిగినది ఈ సందర్భంగా నూతన కార్యవర్గమును వారు అభినందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు మేము చేపట్టే కార్యక్రమాలకు రావాలని ఆహ్వానించడం జరిగినది వస్తానని సానుకూలంగా మేడం స్పందించినది ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవాసమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి జాతీయ సభ్యులు పూరి చంద్రకళ శ్రావణి సుధారాణి బానూరు అనురాధ రాజ్యలక్ష్మ నాగేంద్రం రామ్మోహన్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

# షెడ్యూల్ కులాల సంక్షమం మరియు షెడ్యూల్ తెగలకు సంబంధించిన సమస్యపై పార్లమెంట్లో చర్చించిన డాక్టర్ మల్లు రవి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



ఈరోజు 05 జనవరి 2026న (సోమవారం) న్యూఢిల్లీలోని పార్లమెంట్ హౌస్ అనెక్స్‌లో జరిగిన షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల సంక్షమలపై పార్లమెంటరీ కమిటీ సమావేశంలో మాట్లాడిన ఏకైక ఎంపీ.తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గౌరవనీయులు డాక్టర్ మల్లురవి.వివిధ మంత్రిత్వ శాఖలు/విభాగాలు మరియు స్వయంప్రతిపత్తి సంస్థలలో రిజర్వేషన్ విధానం అమలు అంశంపై మౌఖిక సాక్ష్యలను తీసుకోవడానికి కమిటీ సమావేశం ఏర్పాటు చేయబడింది, ఇందులో షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలకు ప్రత్యేకించి ప్రాధాన్యత ఇవ్వబడింది.సమావేశంలో, కమిటీ అఖిల భారత ఆదాయపు పన్ను ఎస్సీ/ఎస్టీ ఉద్యోగుల సంక్షమ సంఘం, ఆర్థిక మంత్రిత్వ శాఖ (రెవెన్యూ శాఖ), చట్టం ఒ న్యాయ మంత్రిత్వ శాఖ, సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ మరియు ఇందిరా గాంధీ జాతీయ గిరిజన విశ్వవిద్యాలయం (అమర్‌కాంతక్) మరియు నార్త్-ఈస్టర్న్ హిల్ విశ్వవిద్యాలయం (షిల్లాంగ్)తో సహా ఉన్నత విద్యా సంస్థల ప్రతినిధుల నుండి బ్రీఫింగ్‌లు మరియు మౌఖిక సాక్ష్యలను అందుకుంది. పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లు రవి చర్చలలో చురుకుగా పాల్గొని రిజర్వేషన్ విధానాలను సమర్థవంతంగా మరియు పారదర్శకంగా అమలు చేయడం, సామాజిక న్యాయం, సమ్మిళిత పాలన మరియు ప్రభుత్వ విభాగాలు మరియు విద్యా సంస్థలలో షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని గట్టిగా చెప్పారు. సంక్షమ చర్యలను బలోపేతం చేయడం మరియు ఎస్సీ/ఎస్టీ వర్గాలు ఎదుర్కొంటున్న వ్యవస్థాగత సవాళ్లను పరిష్కరించడం లక్ష్యంగా నిర్మాణాత్మక చర్చలతో ఈరోజు సమావేశం లో డాక్టర్ మల్లు రవి ఎస్సీ ఎస్టీ వర్గాల తరఫున అనర్గళంగా మాట్లాడారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ పిడుగురాళ్ల ఆధ్వర్యంలో పట్టణంలోని పేదలకు అల్పాహారం అందజేత



**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, జనవరి 06 :**

లయన్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎాఅ-ూా. సింగ్ పిలుపు మేరకు మన లయన్స్ డిస్ట్రిక్ట్ 316- ఎ గవర్నర్ గారైన ఎాఅ హరిప్రసాద్ ప్రోత్సాహంతో హంగర్ ప్రోగ్రాం లో భాగంగా నాలుగో రోజు న లయన్స్ ఆఫ్ క్లబ్ పిడుగురాళ్ల ఆధ్వర్యంలో పిడుగురాళ్ల పట్టణంలోని వివిధ దేవాలయాల వద్ద ఉన్న యాజకులకు , వృద్ధులకు మరియు మున్సిపాలిటీ వారికి ఉదయం అల్పాహారం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పిడుగురాళ్ల అధ్యక్షులు ఆవుల జనార్దన్ రావు పాస్టు ప్రెసిడెంట్ ఎాఅ: గుండా నారాయణ రావు, ఎాఅ:కొత్త కాశీ విశ్వనాథయాఅ: గుండా రమేష్ ఎాఅ:ఆముదాల చిన్న గంగాధర్ రావు, ఎా అ: ఇసరాజుల వెంకట అప్పారావుల ఎా అ: పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు:కుమార్ స్వామి ఎాఅ:వేముల సత్యనారాయణ మొదలగు సభ్యులు పాల్గొన్నారు

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సుంకులమ్మ వీధి నూతన శాఖ ఏర్పాటు చేయడం జరిగింది

**నంద్యాల. జనవరి 6:- ఉదయం న్యూస్ ప్రతినిధి**



సుంకులమ్మ వీధి సిపిఐ శాఖ సమావేశం రమీజాబీ అధ్యక్షతన జరిగింది
సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి_ ప్రసాద్ సహాయ కార్యదర్శులు భూమని శ్రీనివాసులు లక్ష్మదేవి మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి శశిధర్ హాజరు కావడం జరిగింది అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కార్యదర్శిగా_ సునీత కుమారి సహాయ కార్యదర్శిలుగా వి శ్రీదేవి ఎన్ లక్ష్మ తోపాటు పదిమందితో ఏర్పాటు చేయడం జరిగింది గత మూడు సంవత్సరముల నుండి కుంకులమ్మ వీధి సభ్యులు పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నందుకు వారికి పార్టీ సభ్యత్వాలు ఇవ్వడం జరిగింది

# అమ్మా నాన్నల ప్రేమాలయం వృద్ధాశ్రమములో

**కపలవాయి విజయకుమార్ 72వ జన్మదిన వేడుకలు**

**నరసరావుపేట, ఉదయం న్యూస్, జనవరి 06 :**



నరసరావుపేట పట్టణంలోని చిలకలూరిపేట రోడ్డులో గల అమ్మా నాన్నల ప్రేమాలయం వృద్ధాశ్రమం లో యస్.యస్.ఒయన్ కళాశాల పాలకవర్గ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ బులియన్ మర్చంట్స్ రాష్ట్ర అధ్యక్షులు కపలవాయి విజయకుమార్ 72వ జన్మదిన వేడుకలను ఒది టౌన్ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ-మహేష్ బాబు యువశక్తి పట్టణ అధ్యక్షులు ఫారూఖ్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. హీరో కృష్ణ - మహేష్ బాబు అభిమానులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కపలవాయి విజయకుమార్ పాల్గొని తన పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటుచేసిన కేక్ కట్ చేసి వృద్ధులకు మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో కృష్ణ-మహేష్ బాబు అభిమానులు యండి. షంషీర్ అలీ, షేక్. నాగుర్ వలి, మన్నేపల్లి శ్రీను, డి.నాగేశ్వరరావు, బి.మస్తాన్ రావు , షేక్.నబీ బాజీ, షేక్.సలాం,_.రమేష్ బాబు, యం.డి.అమీర్ మరియు ఆశ్రమ నిర్వాహకులు ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బద్వేలు మండలం వెంకటశెట్టిపల్లెలో రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ...

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



రైతు ఫోటో మరియు రాజముద్రతో మాత్రమే ఉండే పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్న టిడిపి మండల అధ్యక్షుడు బసిరెడ్డి రవికుమార్ రెడ్డి...పాస్ పుస్తకాల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న తాహసీల్దార్ ఉదయభాస్కర్ రాజు...

# ఇదంతా రేవంత్ రెడ్డి డ్రామా.!!

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



నారాయణపేట కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాంగ్రెస్ నాయకుల మూర?త్వానికి నిదర్శనం.కోయిలకొండ దగ్గర కట్టాలనుకున్న 2 రిజర్వయర్‌లకు దాదాపు 1000 ఎకరాల ఫారెస్ట్ భూములు అవసరం ఉంది.ఆ ఫారెస్ట్ భూములు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోదు, కాబట్టి ఆ రిజర్వాయర్ పెండింగ్‌లో పడుతుంది.నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టు కట్టాలంటే 77 వేల ఎకరాల భూమిని సేకరించాలి, 46 గ్రామాలను ముంచాలి, 3 లక్షల ప్రజలను తరలించాలి.ఇదంతా తెలిసే, ప్రజలను మోసం చేసేందుకు కొడంగల్ ప్రాజెక్టు పేరిట రేవంత్ రెడ్డి డ్రామా చేస్తున్నాడు.మాజీ మంత్రి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.

# 37వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాలలో భాగంగా బద్వేలులో రవాణా శాఖ పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థుల ర్యాలీ.

**బద్వేలు ఉదయం ప్రతినిధి..**



బద్వేల్ పట్టణం నెల్లూరు రోడ్డులోని నాగభూషణం కాలేజీ వద్ద నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు కొనసాగిన ర్యాలీ...నాలుగు రోడ్ల కోడలిలో మానవహారం నిర్వహించి వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని రోడ్డు భద్రతాచార్యులు తప్పకుండాపాటించాలని ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు...ఈ కార్యక్రమంలో బద్వేల్ రవాణా శాఖ అధికారి శేఖర్ రావు అర్బన్ సిఐ లింగప్ప, రూరల్ సీఐ కృష్ణయ్య ఎస్ఐలు వారి సిబ్బంది పాల్గొన్నారు...

# మున్సిపల్ ముసాయిదా ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం:

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



అభ్యంతరాలను తమ దృష్టికి తీసుకురావాలి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, అశ్విని తానాజీ వాకడే.
ఓటరు ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే. రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.
మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ. మునిసిపాలిటీల్లో చనిపోయిన వారి ఓట్లు తొలగించాలని కోరారు. కుటుంబ సభ్యులందరికీ ఓట్లు ఒకే చోట ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితా సజావుగా నిర్వహించాలన్నారు.
పోలింగ్ స్టేషన్ల సంఖ్య పెంచాలని కోరారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.
ఇప్పటికే అన్ని మునిసిపాలిటీల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వార్డుల వారీగా ముసాయిదా ప్రకటించామన్నారు. వినతులు స్వీకరించినట్లు పేర్కొన్నారు. మరణించిన వారి ఓట్లు, రెండు చోట్ల నమోదైన ఓట్ల సమాచారం తెలిస్తే మాకు అందించాలని సూచించారు తొలగిస్తామని పేర్కొన్నారు. అభ్యంతరాల పరిశీలన అనంతరం తుది ఓటరు జాబితా ప్రకటిస్తామని పేర్కొన్నారు.
కార్యక్రమంలో చొప్పదండి, జమ్మికుంట, హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్లు నాగరాజు, అయాస్, సమ్మయ్య, రాజకీయ పార్టీల ప్రతినిధులు వై. సునీల్ రావు, నాంపల్లి శ్రీనివాస్ బిజెపి, చల్లా హరిశంకర్, సత్తినేని శ్రీనివాస్ బి ఆర్ ఎస్, మడుపు మోహన్ కాంగ్రెస్, పైడిపల్లిరాజు, సిపిఐ, మిల్కూరి వాసుదేవ రెడ్డి సిపిఐఎం, తేజ దీప్ రెడ్డి ఏఐఎఫ్ ఎఫ్ బి,తదితర రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

